


నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం, 10 ఫిబ్రవరి, 2024 పేజీలు - 4




# ఫ్లైఓవర్‌పై సగం పనులు చేశారు సగం వదిలారు

- పనులు పూర్తిగా కాకుండానే వదిలేసి వెళ్లిన కాంట్రాక్టర్
- స్పందించని ఆర్అండ్‌బి అధికారులు
- అధికారుల అండదండలతోనే కాంట్రాక్టర్ వదిలేశాడని విమర్శలు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 09: బోనకల్ మండల కేంద్రంలో ప్రమాదాలకు నిలయంగా మారిన ఫ్లైఓవర్ మరమ్మత్తులు ఎట్టకేలకు చెప్పగా చెప్పగా పనులు మొదలుపెట్టారు.కానీ ఈ మరమ్మతులు సగం పనులు చేశారు. సగం వదిలారు అంటూ మండల ప్రజలు మండిపడుతున్నారు. ఫ్లై ఓవర్ పై వీధిలైట్లు లేక అటు ఇటు నుండి వస్తున్న వాహనాలు కనపడక ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని మండలంలోని పలువురు విమర్శిస్తున్నారు.

వివరాలు 2లో



# రెవెన్యూ అధికారుల తప్పిదంతో.. 5 ఎకరాలు గోల్‌మాల్.?

రెవిన్యూ అధికారుల తప్పిదంతో ఓ రైతు కష్టపడి సంపాదించి కొన్న ఐదు ఎకరాల పొలం మాయం చేయడంతో ఆ రైతు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక సంబంధిత రెవిన్యూ ఉన్నత అధికారుల చుట్టూ తిరిగి తిరిగి విసుగుచెంది మౌనంగా ఉండి పోవడం జరిగింది. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామ శివారులో సభావత్ వెంకట్రాం తండ్రి పిక్లీ తను 1998 సంవత్సరంలో వ్యవసాయ పట్టా 5 ఎకరాలు కొన్నానని తెలిపాడు.

- ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి
నేటి ఫోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్

2లో

- రూ.1 లక్ష ఇస్తేనే పనిచేసి పెడతా...
- చివరికి రూ.90 వేలు డీల్..
- తహసీల్దార్‌కు రూ.20 వేలు ఫోన్ పే, రూ 70 వేలు నగదు ఇచ్చానంటున్న రైతు సభావత్ బిక్యా...
- సింగల్ పైసా కూడా ఆశించలేదు
- తహసీల్దార్ పాండు



# మత్తులో మైనింగ్ అధికారులు

- రెచ్చిపోతున్న మట్టి మాఫియా
- భూమి ఎవరిదైనా కానీ మాఫియా మాత్రం మేమే చేస్తాం
- 5 ఎకరాలలో 1500 ట్రిప్పుల మట్టి తోలకం
- చోద్యం చేస్తున్న అధికార యంత్రాంగం
- లబోదిబోమంటున్న రైతులు

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 09: తొర్రూర్ మండల పరిధిలో వ్యవసాయ భూములు, కాలువ మట్టి దేన్నీ వదలకుండా సొమ్మొకరిది సోకు ఒకరిది అన్న చందంగా ఎవరి అనుమతులు పొందకుండానే ఇష్టానుసారంగా జెసిబి లతో మట్టిని తవ్వి మనీ చేసుకుంటూ కొంతమంది అక్రమంగా డబ్బులు సంపాదించుకుంటున్నారు. బాధిత రైతులు మాత్రం భూమిని నమ్ముకుని కాయ కష్టం చేసుకుంటూ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. రైతుల పొట్టను కొట్టి రాత్రికి రాత్రి ఎవరికి తెలియకుండానే మట్టిని తొవ్వుకుంటున్నారు.

2లో




# రెవెన్యూ అధికారుల తప్పిదంతో ఐదు ఎకరాలు గోల్‌మాల్.?




బాధిత రైతులు బిక్యనాయక్, వెంకట్‌రాం



ఎమ్మార్వో పాండు



**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 9:** రెవిన్యూ అధికారుల తప్పిదంతో ఓ రైతు కష్టపడి సంపాదించి కొన్న ఐదు ఎకరాల పొలం మాయం చేయడంతో ఆ రైతు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక సంబంధిత రెవిన్యూ ఉన్నత అధికారుల చుట్టూ తిరిగి తిరిగి విసుగుచెంది మౌనంగా ఉండి పోవడం జరిగింది. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామ శివారులో సభావత్ వెంకట్రాం తండ్రి పిక్లీ తను 1998 సంవత్సరంలో వ్యవసాయ పట్టా 5 ఎకరాలు కొన్నానని తెలిపాడు. సర్వేనెంబర్ 116/6 గలది. ప్రస్తుతం వెంకట్రాం శివారు తండా గ్రామంలో నివసిస్తున్నాడు. వెంకట్రాంకు తెలవకుండా 2007 – 08 సంవత్సరంలో గ్రామ వీఆర్వోగా పనిచేస్తున్న సభావత్ పద్మ పనిచేస్తున్నారని బాధితుడు తెలిపారు. తనకు తెలియకుండా వీఆర్వో పదవి ఉన్నదని దురాలోచనకు పాల్పడి నా పేరు మీద ఉన్నటువంటి 5 ఎకరాల పొలం మరో నలుగురిపై ఎకరం చొప్పున పట్ట చేయడం జరిగిందని బాధిత రైతు ఆవేదనతో తెలిపాడు. పట్టా సర్వేనెంబర్ 116/6 సభావత్ బలరాం, సభావత్ జానకిరామ్, సభావత్ లచ్చు నాయక్, సభావత్ కృష్ణ ల పేర్లు మీద ఒక్కొక్కరికి ఎకర చొప్పున అప్పటి రెవెన్యూ అధికారుల కను సైగాల్లో వారి పేర్ల మీద పట్టాలు చేసి నన్ను మోసం చేశారని బాధితుడు ఆరోపిస్తూ తెలిపాడు.

**రూ.1 లక్ష ఇస్తేనే నీ పేరు మీద పట్ట చేస్తా....**

నీ పొలం మళ్లీ నీ పేరు మీద కావాలంటే ఒక లక్ష రూపాయలు ఇస్తే నీ పని చేసి పెడతానని రైతు బాధితుడు వెంకట్రాం కుమారుడు బిక్య నాయక్ అచ్చంపేట తహసిల్దార్ పాండు చెప్పాడని ఆరోపించాడు. చివరికి రూ. 90 వేలకు డీల్ కుదిరింది. సెప్టెంబర్ 2023 రోజున రూ. 20వేల రెవెన్యూ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న గంధం రాములు కు ఫోన్ పే ఎమ్మార్వో ఆంగోతు పాండు కొట్టమని చెప్పడంతో తన ఫోన్పే కు స్పాట్లో కొట్టానని రైతు బీక్య నాయక్ తెలిపాడు. వెంటనే మరో రూ.70 వేలు ఎమ్మార్వో చేతికి ఇవ్వడం జరిగిందని బాధితులు తెలిపారు. ఈ విషయం రెవిన్యూ లో పనిచేస్తున్న ఓ అధికారికి తెలుసునని శుక్రవారం ఫోకస్ న్యూస్ తో తెలిపాడు.

**కోర్టు ఉత్తర్వులు వచ్చిన బేఖాతర్ చేస్తున్న రెవెన్యూ అధికారులు.....**

సర్వేనెంబర్ 116/6 పట్టా పొలం 5 ఎకరాలు ఇతరుల పేరు మీద చేసిన రెవెన్యూ అధికారుల బాగోతానికి బాధిత రైతు ఎవరికి చెప్పుకోవలో తెలియక నేరుగా కోర్టును 19 - 06 - 2023 రోజున ఆశ్రయించడం జరిగింది. జూలై 2023 సంవత్సరంలో నష్టపోయిన బాధితునిపై విచారణ నిర్వహించాలని జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వోలకు కోర్టు ద్వారా ఉత్తర్వులు వచ్చాయని బాధితుడు బిక్య నాయక్ తెలిపారు. ఇట్టి విషయంపై నాక్కూడా నోటీసులు అన్యాయాన్ని వివరంగా తెలిపాడు. ఇట్టి విషయంపై సంబంధిత నేతాధికారులను అడుగుతే ఆర్డీవో కార్యాలయంలో నీ ఫైల్ ఆగిపోయిందని తెలిపారని చెప్పాడు.

**అచ్చంపేట తాసిల్దార్ ఆంగోతు పాండు వివరణ....**

సభావట్ వెంకట్రావు పేరుమీద 5 ఎకరాల పట్టా విషయంపై నష్టపోయిన రైతు బాధితుడు వెంకట్రాం కుమారుడు బిక్య నాయక్ దగ్గర రూ. 90 వేలు డిమాండ్ చేశావని అడగగా, నేను ఎవరి దగ్గర ఒక్క రూపాయి కూడా ఇప్పటివరకు అడగలేదు, అడగను అని నేటి ఫోకస్ న్యూస్ తో తెలిపాడు. కావాలని నామీద లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నేను డబ్బులు తీసుకున్నానని నిరూపణ చేస్తే దేనికైనా శిక్షకు సిద్ధమేనన్నారు. గతంలో ఏం జరిగిందో నాకు తెలియదని, ఇట్టి విషయంపై పూర్తి విచారణ నిమిత్తం అనంతరం బాధితుడు అన్ని విధాలుగా అర్హుడైతే వారికి న్యాయం చేసేందుకు ముందుంటానన్నారు.

# మత్తులో మైనింగ్ అధికారులు



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 09:** తొర్రూర్ మండల పరిధిలో వ్యవసాయ భూములు, కాలువ మట్టి దేన్నీ వదలకుండా సొమ్మొకరిది సోకు ఒకరిది అన్న చందంగా ఎవరి అనుమతులు పొందకుండానే ఇష్టానుసారంగా జెసిబి లతో మట్టిని తవ్వి మనీ చేసుకుంటూ కొంతమంది అక్రమంగా డబ్బులు సంపాదించుకుంటున్నారు. బాధిత రైతులు మాత్రం భూమిని నమ్ముకుని కాయ కష్టం చేసుకుంటూ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. రైతుల పొట్టను కొట్టి రాత్రికి రాత్రి ఎవరికి తెలియకుండానే మట్టిని తొవ్వుకుంటున్నారు. రైతులు మాత్రం తమ గోస ఎవరికి చెప్పాలో తెలియక సతమతమవుతూ రెవెన్యూ అధికారులకు పోలీసు శాఖకు తెలియజేసిన ఫలితం మాత్రం శూన్యం అని అంటున్నారు.

**నీళ్లు లేక సాగులో లేని వ్యవసాయ భూములే టార్గెట్**

తొర్రూర్ మండలం వెలికట్టే గ్రామ శివారులో ఉన్నటువంటి దేశ్య తండ పరిధిలో సర్వే నెంబర్ 58లో ఉన్నటువంటి బందు సాయి మల్లు, బందు వెంకన్న, బంధు యోగేందర్, బంధు పెంటయ్య లకు ఉన్నటువంటి వ్యవసాయ ఆధారిత భూములలో రాత్రికి రాత్రి భూ అనుభవదారులకు ఎటువంటి అనుమతి, సమాచారం తెలియజేయకుండానే దాదాపు ఐదు ఎకరాలలో 1500 ట్రిప్పుల మట్టిని కాసులకు కక్కుర్తి పడి రైతుల పొట్టను కొట్టి మట్టి మాఫియా అమ్ముకోవడం జరిగింది.

**ఫిర్యాదులు చేసిన చర్యలు శూన్యం**

బాధిత రైతులు లబోదిబోం అనుకుంటూ మండల రెవెన్యూ అధికారులకు తెలియజేసిన, పోలీసు శాఖకు అప్పటికప్పుడే 100 డయల్ చేసిన సంఘటన స్థలానికి చేరుకున్న మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించడంతో జెసిబి లు ట్రాక్టర్లు వెనక్కి తగ్గినట్టు తగ్గే మళ్లీ దందా దందానే చేస్తామన్నట్లుగా రాత్రి పగలు అనే తేడా లేకుండా మట్టిని ప్లాట్ల కు తోలడం జరుగుతుంది. రెవిన్యూ అధికారులకు తెలియజేస్తే ఇది మైనింగ్ అధికారులకు తెలియజేయాలని తూతూ మంత్రంగా పట్టనట్టుగా వ్యవహరిస్తున్నట్లు బాధిత రైతులు చెప్తున్నారు.

**మైనింగ్‌కు అనుమతులు తప్పనిసరి**

చట్ట ప్రకారం ఎవరైనా వారి సొంత భూములలో గాని వేరే ఎవరి భూముల్లో అయిన మట్టి తోలాలన్నా మైనింగ్ చేయాలన్నా సంబంధిత శాఖ నుండి అనుమతి పొందాకే భూ అనుభవదారుల నుండి అనుమతి పొందాకే మట్టి తొలల్సిన అవసరం ఉన్నది. కానీ మట్టి మాఫియా మాత్రం అవేమీ మాకు వర్తించదు అన్నట్లుగా బావులు తవ్వినట్టే వ్యవసాయ పొలాలను తవ్వి మట్టిని అమ్ముకోవడం జరుగుతుంది.

## ఫ్లై ఓవర్‌పై సగం పనులు చేశారు..

# సగం వదిలారు



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 09:** బోనకల్ మండల కేంద్రంలో ప్రమాదాలకు నిలయంగా మారిన ఫ్లైఓవర్ మరమ్మత్తులు ఎట్టకేలకు చెప్పగా చెప్పగా పనులు మొదలుపెట్టారు.కానీ ఈ మరమ్మతులు సగం పనులు చేశారు. సగం వదిలారు అంటూ మండల ప్రజలు మండిపడుతున్నారు. ఫ్లై ఓవర్ పై వీధిలైట్లు లేక అటు ఇటు నుండి వస్తున్న వాహనాలు కనపడక ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని మండలంలోని పలువురు విమర్శిస్తున్నారు. ఫ్లై ఓవర్ పై వీధిలైట్లు లేక పట్టించుకునే నాధుడే లే అంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి. దీనికి నిర్లక్ష్యం ఆర్ అండ్ బి అధికారులేనని మండల ప్రజలు వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రీసెంట్గా గత ఆదివారం రాత్రి ఫ్లైఓవర్ పై జరిగిన ఘోర ప్రమాదం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. రాత్రి 7 గంటలకు ట్రాక్టర్ పై మిరప తోట కూలీలు పనులు పూర్తిచేసుకుని తిరిగి స్వగ్రామమైన మండల పరిధిలోని రావినూతల గ్రామానికి మరో 10 నిమిషాలలో చేరుకునే సమయానికి ఫ్లై ఓవర్ పై వీధిలైట్లు లేక అటు ఇటు నుండి వస్తున్న వాహనాలు కనపడక ఘోర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై పెద్దబీరవల్లి నుండి బోనకల్లుకు వస్తున్న పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన ఎంద్రాతి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. వ్యవసాయ కూలీలతో వస్తున్న ట్రాక్టర్ బోల్తా పడడంతో ట్రాక్టర్ లో ఉన్న 15 మంది కూలీలకు ప్రమాదము తప్పి గాయాల పాలయ్యారు. ఈ ప్రమాదం జరగటానికి ముఖ్య కారణం ఫ్లై ఓవర్ పై విద్యుత్ లైట్లు లేకపోవడం అని పలువురు చర్చించుకుంటున్నారు. దానికి తోడు ఫ్లై ఓవర్ మరమ్మత్తులు పూర్తిగా కాకుండానే మధ్యలోనే గుంతలు గుంతలుగా కాంట్రాక్టర్ వదిలేసి వెళ్ళటంపై అధికారులపై, సదరు కాంట్రాక్టర్ పై మండల ప్రజలు మండిపడుతున్నారు. ఆర్ అండ్ బి అధికారుల అండదండలతోనే ఫ్లైఓవర్ మరమ్మత్తులు పూర్తికాకుండానే కాంట్రాక్టర్ వదిలేశాడని మండలంలో పలువురు వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఫ్లై ఓవర్ ఫుట్ పాత్ పై చెత్త చెదారం పేరుకుపోయి అద్వానంగా కనిపిస్తున్న పట్టించుకోకపోవడంపై అధికారుల పనితీరును చూసి ప్రజలు జోరుగా విమర్శలు చేస్తున్నారు. ఏది ఏమైనా ఇకనైనా అధికారులు స్పందించి ఈ ఫ్లై ఓవర్ పై ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మోనిత పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 09:**



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో వేముల నాగేశ్వరరావు మనవరాలు వేముల శ్రీనివాస్ రావు ఉమాదేవి కుమార్తె లిఖిత్ పుష్కర్ చెల్లి మోనిత పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నాడు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన శ్రీనివాస్ రావు గారి కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు మోనిత కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు ఉమాదేవి పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కోట రాంబాబు

- జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది
- గత ప్రభుత్వ పాలనలో పూర్తిగా నిర్లక్ష్యం
- సమాచార శాఖ మంత్రి పొంగిలేటి ప్రత్యేక దృష్టి
- మీడియా మిత్రులందరూ కలిసి వస్తే మంత్రి దృష్టికి తీసుకువెళ్లేందుకు సిద్ధం



**(నేటి పోకస్ న్యూస్) ప్రతినిధి మాది ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 09:** జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు శుక్రవారం మధిర పట్టణంలోని చెరుకుమల్లి వారి వీధి నందు ఉన్న రాధాకృష్ణ మందిర్ నందు ప్రజా జ్యోతి పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం రిపోర్టర్ వేణు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా స్థానిక మీడియా జర్నలిస్టుల తో కలిసి ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ సమాజంలో మీడియా నాలుగో స్తంభం అని గత టిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ప్రణాళికలు సిద్ధం చేస్తుందని ఆయన అన్నారు.అందులో భాగంగా సమాచార శాఖ మంత్రిగా ప్రియతమ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే మీడియా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి సమావేశం నిర్వహించారన్నారు జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు వంటి విషయాలపై సమావేశం నిర్వహించి పలు విషయాలు గురించి చర్చించి అధ్యయనం చేశారన్నారు కేరళ రాష్ట్ర తరహాలోనే పలు ప్రతిపాదనలను ఆయన సిద్ధం చేస్తున్నారని తెలిపారు అంతేకాక జిల్లా మీడియా యంత్రాంగం ఏకతాటిపై వచ్చి వారి సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే ఆయా సమస్యల పరిష్కారం కోసం మిత్రులందరితో కలిసి సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లేందుకు తాను అన్నివేళలా సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మీడియా జర్నలిస్టులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మీడియా పాత్రికేయులు సూర్య పత్రిక ఆర్సి ఇంచార్జ్ సీతారాములు రూరల్ రిపోర్టర్ దేవిశెట్టి కృష్ణ విజన్ ఆంధ్ర ఆర్ సి ఇన్చార్జ్ రావూరి కృష్ణ ప్రసాద్ మనం ఆర్సి ఇంచార్జ్ అరుణ్ కుమార్ కెరటం ఆర్సి ఇంచార్జ్ పల్లబోతు ప్రసాదరావు సాక్షి టీవీ నియోజకవర్గ ఇన్చార్జ్ చేకూరి వినోద్ తెలుగు ప్రభ ఆర్సి ఇంచార్జ్ వేముల నవీన్ కుమార్ అక్షర విజేత ఆర్సి ఇంచార్జ్ వి శ్రీనివాసరావు (వాసు) నిఘా ఆర్సి ఇంచార్జ్ రమేష్ పోలీస్ నిఘా టౌన్ రూరల్ రిపోర్టర్ ప్రభాకర్ ఎస్ మీడియా ఆర్సి ఇంచార్జ్ వేల్పుల పవన్ కళ్యాణ్ రిపోర్టర్ పార్థసారథి తదితర ఆలయ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్శింహులును వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి

- కులనిర్మూలనా పోరాట సమితి నాయకులు డిమాండ్....

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి చారకొండ వెంకటేష్**
**(నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 9:**
నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మాద్వార్ గ్రామములో గుడిసె లక్ష్మి మరణానికి కారణమైన వ్యక్తి అదే గ్రామానికి చెందిన కాకి నర్శింహులును వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కులనిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర నాయకులు ముద్దునూరి లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామములో అంబేదరర్ గ్రంథాలయములో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మాద్వార్ గ్రామంలో 14-10-2023 రోజున గుడిసె కృష్ణ భార్య అయిన గుడిసె లక్ష్మి పురుగుల మందు తాగి మరుసటి రోజు చికిత్స పొందుతూ చనిపోయిన సంఘటనపై, నారాయణ పేట జిల్లా పోలీసులు పట్టించుకోని విషయంపై కులనిర్మూలనా పోరాట సమితి రాష్ట్రప్రధాన కార్యదర్శి అభినవ్ భూరం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రప్ప, రాష్ట్ర కమిటి సబ్బులు ముద్దు నూరి లక్ష్మీనారాయుణ, హిమాద్రి, రవికుమార్, జోగు లాంబ గద్వాల జిల్లా నాయకుడు కె. రవి, నాగర్ కర్నూలు జిల్లా కో-కన్వీనర్ సురేష్, వికారాబాద్ జిల్లా నాయకుడు అంజిలతో పాటు మరి కొంతమంది కేఎన్పిఎస్ కార్యకర్తలు కలిసి నిజనిర్ధారణ కమిటీగా ఏర్పడడం జరిగింది. ఇట్టి విషయంపై గురువారం మాద్వార్ గ్రామాన్ని సందర్శించి బాదితులను వివరాలు అడిగి క్షుణంగా తెలుసుకున్నారు. బాధితురాలికి అండగా మేముంటామని వెళ్లిన నాయకులు వారు అడుగుతున్నప్పుడు కొన్ని ఆసక్తి కర విషయాలు తెలిశాయని తెలిపారు. మాద్వార్ గ్రామానికి చెందిన కాకి నర్శింహులు ముదిరాజ్, తన సొంత ఆటో నడుపుతూ, ప్రతి రోజు కూలీలను వ్యవసాయ పనుల కోసం తరలించే పని చేస్తూ గుడిసె కృష్ణ భార్య అయిన గుడిసె లక్ష్మితో అక్రమ సంబందం పెట్టుకోవడం జరిగిందన్నారు. భర్తకు తెలియకుండా గుడిసె లక్ష్మీకి సెల్ ఫోన్ కూడా ఇప్పించి ప్రతి రోజు ఫోనులో సంభాషణలు కూడా జరిపేవాడని తెలిపారు. ఒక రోజు పెద్దల పండుగ సంధర్భంగా, మనమంతా కలిసి పెద్దలకు మొక్కుబడి తీర్చు కోవాలి ఎవరు కూడా వ్యవసాయ పనులకు, ఇతర కూలి పనులకు వెల్లవద్దని గుడిసె కృష్ణ తన భార్యతో పాటు ఇంట్లో ఉన్న వారందరికి చెప్పాడని, ఈ రోజు మనం తప్పని సరిగా బయట కలుసుకోవాలని, కూలి పని నెపంతో నా ఆటో దగ్గరకు రావాలని తాను ఇప్పించిన ఫోను ద్వారా కాకి నర్శింహులు గుడిసె లక్ష్మిని హెచ్చరించాడు, ముమ్మాటికి గుడిసె లక్ష్మి మరణానికి కారణమైన కాకి నర్శింహులును వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, 302 సెక్షన్ల క్రింద అరెస్టు చేసి నరసింహులు కఠినంగా శిక్షించాలని ఆయన ఈ సంధర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ఘాటుగా హెచ్చరించారు.








## సర్వశుద్ధి సరిత ఆధ్వర్యంలో గోవిందపురం (ఏ) గ్రామంలో గ్రామసభ

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాది ముఖేష్,బోనకల్ ఫిబ్రవరి 09:** మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామంలో పంచాయతీ ప్రత్యేక అధికారి,సర్వశుద్ధి సరిత ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలలో భాగమైన 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలకు సంబంధించి అర్హులకు పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ నాయకులు గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోరుతూ వాటిని ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద ఉన్న బోరు బావి దగ్గర నుండి వాటర్ ట్యాంక్ వరకు పైపులైన్ ఏర్పాటు, గ్రామంలో పాఠశాల నిర్మాణం, రెండు అంగన్వాడీ భవనాల మరమ్మత్తుల ప్రణాళికలు పంపించాలని ప్రత్యేక అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పరశురాం ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాగం పాపారావు నాయకులు భాగం నాగేశ్వరరావు భాగం శ్రీనివాసరావు కావూరి వెంకట్రావు షేక్ రంజాన్ వద్దెబోయిన ఉపేంద్ర అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు మొదలగు వారు పాల్గొన్నారు.

## కసుమూర్ మస్తాన్ బాబాకు మొక్కు చెల్లించిన రేవంత్ రెడ్డి బాల్యమిత్రులు



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి.శ్రీను.. జగత్ పల్లి):** రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టడంతో ఆయన బాల్యమిత్రులు శుక్రవారం నెల్లూరు జిల్లా కసుమూరు మస్తాన్ బాబాను దర్శించుకుని మొక్కు చెల్లించారు. వనపర్తిలో విద్యాభ్యాసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వనపర్తిలో చాలామంది బాల్యమిత్రులు ఉన్నారు. ఆయన స్వగ్రామం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి అయినప్పటికీ ఆయన సోదరుడు భూపాల్ రెడ్డి గతంలో ఇక్కడ పోలీసు డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహించారు. ఇందులో భాగంగానే ఆయన సోదరులంతా ఇక్కడే విద్యాభ్యాసం చేశారు. ఈ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఆయన మిత్రుడు జిల్లెల సురేందర్ రెడ్డి మస్తాన్ బాబాకు మొక్కుకొని ముడుపు కట్టారు. ఆయన అనుకున్న విధంగానే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో మొక్కు చెల్లించుకునేందుకు సురేందర్ రెడ్డితో పాటు రఘువీర్ రెడ్డి, జక్కుల రాములు యాదవ్, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు గౌని వంశీధర్ రెడ్డి ఆయన శ్రేయోభిలాషులు జర్నలిస్ట్ శ్రీనివాస్ యాదవ్, బాలస్వామి యాదవ్ లు శుక్రవారం కసుమూరులో మస్తాన్ బాబాను దర్శించుకుని మొక్కు చెల్లించారు.

